RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం30 అక్టోబర్2024

Digital Edition


# వృద్ధులకు ఆరోగ్య భీమా

మన సాక్షి గొంతుక డెస్క్ 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు లబ్ది పొందుతారు. అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వృద్ధులకు వైద్యబీమా లభిస్తుంది. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు.పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు లబ్ది పొందుతారు. అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వృద్ధులకు వైద్యబీమా లభిస్తుంది. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. సీజీహెచ్ఎస్, ఎక్స్సర్వీస్మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ పథకాల కింద ఉన్న వయోవృద్ధులు వాటిని గానీ, ఏబీపీఎంజేఏవైని గానీ ఎంచుకోవచ్చు. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు.




# టీడీపీ గూటికి బాబుమోహన్

మన సాక్షి గొంతుక డెస్క్ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. మంగళవారం మెదక్ జిల్లా ఆందోల్లో టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు స్వయంగా బాబు మోహన్ ప్రకటించారు.తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొని సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్నారు. అలాగే నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. మంగళవారం ఆందోల్ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లుగా బాబు మోహన్ ఫోటోను విడుదల చేశారు.



# చంద్రబాబుని కలిసిన కపిల్ దేవ్

మన సాక్షి గొంతుక డెస్క్ టీమిండియా క్రికెట్ మాజీ సారథి కపిల్ దేవ్ ఆంధ్రప్రదేశ్ లో పర్యటించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో సమావేశం అయ్యారు. కాగా, ఏపీలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి విస్తృత కార్యక్రమాల గురించి చర్చలు జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలపై కూడా సీఎం చంద్రబాబు కు చాలా ఉత్సుకత ఉందన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. క్రికెట్ బోర్డు బాగా పని చేస్తోంది.. చంద్రబాబు నుంచీ ప్రామిస్ అనేకంటే ఆయన బ్లెస్సింగ్ ఉంటుంది.. ఇండియన్ గోల్ఫ్ కి నేను ప్రెసిడెంట్.. ఎక్కడ భూమి ఇస్తుందనేది ప్రభుత్వానిదే నిర్ణయం.. స్పోర్ట్స్ సిటీ ఇస్తే నేను చాలా సంతోషిస్తాను.. 20 సంవత్సరాల నుంచి ముందున్నాం క్రికెట్ లో.. చాలా పాజిటివ్ మాత్రమే నేను మాట్లాడుతాను అని కపిల్ దేవ్ వెల్లడించారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. అనంతపురం, అమరావతి, విశాఖలలో గోల్ఫ్ కోర్టులు పెడతామన్నారు. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ను మన రాష్ట్రానికి అంబాసిడర్ గా ఉండాలని కోరాం.. గోల్ఫ్ ను కూడా ఏపీలో అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాం..

# దేవుళ్ళ పై ఒట్టు వేసి హామీలు మరిచారు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ప్రజాపాలన కాదు..పోలీసు పాలన సాగుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు విమర్శించారు. సీఎం రేవంత్కు పాలన మీద పట్టు లేదన్నారు. ఫీజు రీ యింబర్స్మెంట్ రాక విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదన్నారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కరెంట్ బిల్లులు పెరగలేదని హరీష్ రావు చెప్పారు.అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులుఅతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు హెచ్చరించారు. తెలంగాణలో కొత్తపథకాలు అటుంచి పాత పథకాలను కూడా సీఎం రేవంతరెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే సోయి రేవంత్ ప్రభుత్వానికి లేదని హరీశ్రరావువిమర్శించారు.తెలంగాణలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. అనేక కొర్రీలు పెట్టి రేవంత్ ప్రభుత్వం రుణమాఫీకి ఎగనామం పెడుతోందని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) వనపర్తిలో హరీశ్రావు పర్యటించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ... దేవుళ్లపై ఒట్లు వేసి హామీలు మరిచారని మండిపడ్డారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టిన పాలకుడు.. ఇచ్చిన మాట తప్పితే తెలంగాణకే అరిష్టమని అన్నారు. ఎనముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగ వేతల రేవంత్ రెడ్డి అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీశ్రావు నిలదీశారు.



# ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక డెస్క్ మహిళలను ఆర్థికంగా బలోపేతంచేసేందుకు ఇందిరా డెయిరీని రూపొందించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరణ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. మహిళా డెయిరీలో పాల విక్రయాలు, వెన్న పాల ఉత్పత్తి ద్వారా స్వయం సమృద్ధి జరుగుతుందన్నారు. మహిళా డెయిరీపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మహిళలకు రుణాల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. మహిళల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.మహిళా డెయిరీపై బీఆర్ఎస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డెయిరీ పట్ల వ్యవహరించిన వైఖరి సరైనది కాదన్నారు. మహిళా డెయిరీలో 61 వేల మంది సభ్యులతో 40 లక్షల డిపాజిట్స్ ఉన్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళ డెయిరీపై దృష్టి సారించామన్నారు. మధిర నియోజకవర్గంలో రెండున్నర లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఏడాదిలో మహిళల ఆదాయం నెలకి 24 కోట్లు రూపాయలు పాల మీదనే సంపాదించవచ్చన్నారు. పాల ఉత్పత్తులన్నింటిని కలిపితే 500 కోట్లు సంపాదించవచ్చని పేర్కొన్నారు. ఇందిరా డెయిరీ ద్వారా దేశం మొత్తం మధిర వైపే చూడాలన్నారు. నియోజకవర్గంలో మూడు ఆనకట్టలు కట్టామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



# 19 మంది మావోయిస్టుల అరెస్ట్

మన సాక్షి గొంతుక డెస్క్ అక్టోబర్ ప్రారంభంలో ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగలింది. భద్రతా దళాల కాల్పుల్లో దాదాపు 35 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు. తాజాగా మరోసారి సుక్మా జిల్లాలో భద్రతా దళాలు వేర్వేరు ఆపరేషన్లు నిర్వహించారు. అడవిలో జల్లెడ పట్టగా 19 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 మంది నక్సలైట్లు పట్టుబడగా.. బెజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు ఆదివారం పట్టుబడ్డారని అధికారి తెలిపారు. మొత్తం 19 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.నక్సలైట్లపై ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల రివార్డు ప్రకటించింది. పలువురు నక్సలైట్లపై అరెస్ట్ వారెంట్లు కూడా జారీ అయ్యాయి. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ మాట్లాడుతూ.. జిల్లాలో నక్సల్స్ నిర్మూలన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. భేజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భండార్పదర్, గొంపాదర్ అడవుల్లో నక్సలైట్లు గుమిగూడి అవాంఛనీయ ఘటనకు పాల్పడ్డారని ఇన్ ఫార్మర్ నుంచి సమాచారం అందింది. సమాచారం ఆధారంగా భేజ్జీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ సంయుక్త బృందం అక్టోబర్ 27న భండార్పదర్ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ సైనికులు చుట్టుముట్టి 5 మంది నక్సలైట్లను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు నక్సలైట్లకు అరెస్ట్ వారెంట్ జారీ అయింది.



# బండి సంజయ్ వర్సెస్ కేటీఆర్..

మన సాక్షి గొంతుక డెస్క్ బండి సంజయ్ చేసిన కామెంట్లపై కేటీఆర్ న్యాయ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.. కేటీఆర్ క్షమాపణలు డిమాండ్ చేస్తుండగా, బండి సంజయ్ క్షమాపణలు చెప్పేది లేదని, తన వ్యాఖ్యల్లో తప్పులేదని స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య న్యాయ పోరాటం మొదలైంది.. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సం సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ గేమ్ నడుస్తోంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కామనే కాని.. ఒకరిపై ఒకరు లీగల్ నోటీసులు ఇవ్వడం.. కొత్త టర్న్. ప్రస్తుతం దావాల ట్రెండ్ నడుస్తుండడంతో.. కేంద్రమంత్రి కూడా అదే బాటపట్టారు. బండి సంజయ్ వర్సెస్ కేటీఆర్. పొలిటికల్ వార్ కాస్తా.. కోర్టుల వరకు వెళ్లి లీగల్ బ్యాటిల్గా మారిపోయింది. ఇటీవల కేటీఆర్పై కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని ఈనెల 19న మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఆరోపించారు. దీంతో ఆయనకు లీగల్ నోటీసులు పంపారు బండి సంజయ్. తనపై చేసిన కామెంట్లకు ఆధారమైనా చూపించాలి.. లేకుంటే బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు కేటీఆర్. ఆయన చేసిన కామెంట్లు తన వ్యక్తిత్వాన్ని అవమానపర్చేలా ఉన్నాయని.. క్షమాపణలు చెప్పకపోతే పరువునష్టం దావా వేస్తానన్నారు కేటీఆర్.



# పేలుళ్లపై విచారణకు చర్యలు:

## షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి





మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ బాలాజీ టౌన్షిప్ కాలనీ సమీపంలో చౌడమ్మ గుట్టపై జరుగుతున్న పేలుళ్ల గురించి స్థానికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ పేలుళ్ల కారణంగా రాత్రి నిద్రలేని పరిస్థితి ఏర్పడిందని, భవనాలు కంపిస్తున్నాయని, రాళ్లు వాహనాలపై పడుతున్నాయని వారు ఆరోపించారు.ఏసిపి రంగస్వామి స్పందనస్థానిక ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి, సీఐ విజయకుమార్, ఇతర పోలీసులు మంగళవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక నేతలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, లంకాల రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు భారీ ఎత్తున చౌడమ్మ గుట్ట వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏసిపి రంగస్వామి నిర్వాహకులను పిలిచి మాట్లాడి, అనుమతి నిబంధనలు పాటించేందుకు ఆదేశించారుప్రత్యేక విచారణ ఆదేశంపేలుళ్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నందున ఏసిపి రంగస్వామి సీఐ విజయ్‌కుమార్‌కు ప్రత్యేక విచారణ జరపాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.స్థానికుల డిమాండ్‌బాలాజీ టౌన్షిప్ కాలనీవాసులు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. వారు అర్ధరాత్రి కూడా పేలుళ్లు జరుగుతున్నాయని, భవనాలు కంపిస్తున్నాయని, ఈ ఘటనలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పార్టీ కార్యకర్తలకు కీలక సూచనలు చేసిన కేటీఆర్



తెలంగాణలో రాబోయే ఎన్నికల దృష్ట్యా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్‌కు పలు సూచనలు చేశారు.

1. ప్రతిపక్షాల టార్గెట్: రానున్న రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, మరియు వారి పెయిడ్ సోషల్ మీడియా ట్రోల్‌లు బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయనున్నట్లు చెప్పారు.

2. తప్పుడు ప్రచారంపై జాగ్రత్తలు: తప్పుడు కేసులు మరియు డీప్ ఫేక్ టెక్నాలజీ ద్వారా అసత్య ప్రచారం చేయడం జరుగుతుందని, అలాంటి వాటిపై ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

3. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నలు: కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు మరియు 420 హామీల అమలులో విఫలమైనందుకు కాంగ్రెస్‌ను ఎప్పటికప్పుడు ప్రశ్నించాలని సూచించారు.

కేటీఆర్ సూచించినట్లు, కార్యకర్తలు పార్టీపై జరగబోయే ప్రతికూల ప్రచారానికి ధైర్యంగా ప్రతిస్పందించాలని, నిజానిజాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించాలని సూచించారు.

# నవంబర్ 5న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం

### షాద్‌నగర్‌లో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి సమావేశం నిర్ణయాలు



మన సాక్షి గొంతుక /అక్టోబర్ 29/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్‌నగర్ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మాజి జెడ్పీటీసీ, తెలంగాణ ఉద్యమ కారుడు పంది వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక సంఘం ఏర్పాటు చేయాలని, అది పూర్తిగా రాజకీయాలకు అతీతంగా ఉండాలని తీర్మానించారు.సభలో నవంబర్ 5 మంగళవారం నాడు నాగులపల్లి రోడ్డులో వాద్యాల వసంత రెడ్డి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమ్మేళనంలో 69 నాటి తొలి దశ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు ప్రకటించారుఅడహక్ కమిటీ:,సలహాదారులు: కళ్లెం నరసింహా రెడ్డి, రాంబల్ నాయక్, మగులాల్ నాయక్, ఎమ్మే సత్తయ్యగౌరవ అధ్యక్షులు: పినపాక ప్రభాకర్, మిట్టు నాయక్‌చైర్మన్: పంది వెంకట్రామిరెడ్డివైస్ చైర్మన్‌లు: అర్ల యాదయ్య, జాంగారి రవికన్వీనర్లు: నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణకో కన్వీనర్లు: మహ్మద్ సిరాజుదీన్, జాంగారి నరసింహకోఆర్డినేటర్: దిలీప్ కుమార్‌ఈ సమావేశంలో రాంబల్ నాయక్, కళ్లెం నరసింహా రెడ్డి, మంగులాల్ నాయక్, నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ, పినపాక ప్రభాకర్, అర్ల యాదయ్య, అనందేశ్వర్ రెడ్డి, మహ్మద్ సిరాజుదీన్, జాంగారి నరసింహ, దిలీప్ కుమార్, బాబు రావు, బాలరాజు, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నిరసన: బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన పై విమర్శలు




మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పై తీవ్ర విమర్శలు చేశారు. 8,300 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లింపులు నిలిపివేసి విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మంగళవారం వందలాది విద్యార్థులతో కలిసి ఫరూక్ నగర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.విద్యార్థుల సమస్యలు మరియు ప్రభుత్వ వైఫల్యాలుశ్రీకాంత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వమూ టీఆర్ఎస్ బాటలోనే వెళ్తోందని ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా 8,300 కోట్లు, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 730 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్టిఫికెట్లు లభించక అధిక చదువులు చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ డిమాండ్లుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్కాలర్‌షిప్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలతో చర్చించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శులు సుమయిర్, శివ సాగర్, అఖిల్, యశ్వంత్, తరుణ్, చందు, మాస్ మహేందర్, ఫారన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆందోళన: స్కాలర్షిప్స్ విడుదల చేయాలంటూమహబూబ్‌నగర్‌లో నిరసన




మన సాక్షి గొంతుక /మహా బూబ్ నగర్ మహబూబ్‌నగర్ జిల్లా, మంగళవారం %-% ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు విద్యార్థినులు రోడ్డెక్కారు. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్‌లో కళాశాల నుండి తెలంగాణ చౌరస్తా, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.ఎస్ఎఫ్ఐ డిమాండ్లుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుగా స్పందించడం లేదని విమర్శించారు.రాష్ట్రవ్యాప్త ఆందోళన హెచ్చరికప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఎస్ఎఫ్ఐ సభ్యులు హెచ్చరించారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తో పాటు ఎన్నో విద్యార్థులు పాల్గొన్నారు, తమ హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ప్రాధాన్యతగా ఆందోళన చేపట్టింది.

# అడిషనల్ కలెక్టర్ ను కలిసిన రైస్ మిల్లుల అసోసియేషన్.

### చల్ల ఇండస్ట్రీస్ అధినేతను ప్రశంసించిన అడిషనల్ కలెక్టర్.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా రా రైస్ మిల్లర్లు 14 మంది అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,ని కలిసి అసోసియేషన్ సభ్యులు మొత్తం ఖరీఫ్ 2023-24 సంబంధించి సంపూర్తిగా బియ్యం సరఫరా చేసినట్లుగా తెలియజేయగా అడిషనల్ కలెక్టర్ వారిని అభినదందించారు. ప్రత్యేకంగా వారి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి,కృషిని ప్రత్యేకంగా అభినందించారు,భవిష్యత్ లో కూడా ఇలాగే నిర్ణీత సమయంలో టార్గెట్ పూర్తి చేయాలని కష్టపడే మీకు అందరికీ జిల్లా తరుపున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు,ఈ అసోసియేషన్ కు సంబంధించి ఖరీఫ్2023-24 సీజన్ కు గానూ 2,48,012 కింటాళ్ళ వరి ధాన్యం కేటాయించగా 1,66,168 క్వింటాళ్ల బియ్యం సరఫరా చెయ్యాల్సి ఉండగా అవి పూర్తిగా సరఫరా చేసి ఉత్తమ అసోసియేషన్ గా ప్రశంసలు అందుకున్నారు.

# రికార్డులను పరిశీలించిన ఏసిపి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేటజనగామ ఏసిపి పార్థసారథి బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ లో అన్యువల్ ఇన్స్పెక్షన్ రికార్డుల పరిశీలన చేసినారు మరియు పోలీస్ సిబ్బందికి సంబంధించిన కిట్ లను పరిశీలించినారు, మరియు పెండింగ్ కేసుల గురించి రౌడీషీటర్స్ గురించి రోడ్ యాక్సిడెంట్ జరిగే ప్రదేశాలను గుర్తించి కోర్టు పరిధిలో ఉన్న కేసుల గురించి ఆయన మాట్లాడారు, ఈ కార్యక్రమంలోనర్మేట సీఐ ఎం అబ్బయ్య ఎస్సై ఎస్కె హమీద్ హెడ్ కానిస్టేబుల్ బి నర్సిరెడ్డి కానిస్టేబుల్స్ ఎండి జమాలుద్దీన్ ఎన్ రాకేష్ వై శ్రీనివాస్ రెడ్డి కే సత్యనారాయణ ఉమెన్ కానిస్టేబుల్ పి విద్యాలక్ష్మి లు పాల్గొన్నారు



# ట్విట్టర్లో ట్వీట్(మెసేజ్)తో స్పందించిన ఆర్టీసీ అధికారులు




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంగత కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేక పోవడంతో మహిళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని టీఎస్ఆర్టీసీ ,ఎండి సజ్జనర్ కు ట్విట్టర్లో బచ్చన్నపేట మండల యువకుడు వడ్డేపల్లి యాకం రెడ్డి ట్వీట్ (మెసేజ్) చేయడంతో అధికారులు స్పందించారు. బస్టాండ్ ఆవరణలో మరమ్మత్తులు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా యువకుడు వడ్డేపల్లి యాకం రెడ్డి మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ట్విట్టర్లో ట్వీట్ చేయడంతో స్పందించినఆర్టీసీ ఎండి సజ్జనర్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఇట్టి పనులు త్వరగా పూర్తిచేసి మహిళలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. అదేవిధంగా బస్టాండ్లో ప్రయాణికుల కోసం మంచి నీళ్లతో కూడిన ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

### బచ్చన్నపేట ఎమ్మార్వో గా ప్రకాష్ రావు

# బాధ్యతలు స్వీకరణ..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఎమ్మార్వో గా ఎన్ టి ప్రకాష్ రావు మంగవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ఘన్పూర్ లో డిఏవో గా పనిచేసిన ఆయన అక్కడి నుంచి బచ్చన్నపేట ఎమ్మార్వోగా బదిలీ పై వచ్చారు. ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేసిన మైపాల్ రెడ్డి దేవరప్పుల మండల ఎమ్మార్వో గా బదిలీపై వెళ్లారు.

సన్మానించిన జర్నలిస్టులు

బచ్చన్నపేట మండలఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ టి ప్రకాష్ రావును బచ్చన్నపేట మండల ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్(272/2023) అధ్యక్షుడు జంగిలి సాయిబాబా చింతల మధు కృష్ణ, వనమైన వెంకటేష్ గౌడ్, చింతల రాజిరెడ్డి లు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పేట భాస్కర్ ను సన్మానించిన సుతారి రాజేందర్

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 29:తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.పేట భాస్కర్ ను మంగళవారం కోరుట్ల లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఈ మధ్యనే తను జాతీయ సేవారత్న అవార్డు పొందిన సందర్భంగా సన్మానించినట్లు మరియు వచ్చే నెల 8వ తేదీన జగిత్యాల లో జరగనున్న తన సోదరుని వివాహానికి రావల్సిందిగ ఆహ్వానించినట్లు కోరుట్ల నియోజకవర్గ మున్నరుకాపు సంఘం, ప్రజాసంఘాల జేఏసీ కో ఆర్డినేటర్ డా.సుతారి రాజేందర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు లోకిని రాము,రాజేష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ రాష్ట్రాల పర్యటనలో అరుదైన రికార్డులు సాధించిన జానపాటి నగేష్ యాదవ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన జానపాటి నగేష్ యాదవ్ వివిధ రాష్ట్రాల పర్యటనలు చేసి అరుదైన రికార్డులు సాధించినట్లు మంగళవారం తెలిపారు.జానపాటి నాగేష్ 22 సంవత్సరాల వయసులో ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని 12 రాష్ట్రాలలో పర్యటించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, అనంతరం 23 సంవత్సరాల వయసులో దేశంలోని 14 రాష్ట్రాలలో పర్యటించి ఇంటర్నేషనల్ రికార్డ్స్ లో స్థానం సంపాదించినట్లు తెలియజేశారు.జానపాటి నగేష్ తన సొంత వాహనం లేకుండా కేవలం ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన విధానం, అక్షరాస్యత,విద్య,వైద్యం, ఆహారపు అలవాట్లు, సంస్కృతి సాంప్రదాయాలను గురించి అధ్యయనం చేయడానికి 2019 నుండి దేశంలోని కేరళ,రాజస్థాన్, హర్యానా,గోవా,పంజాబ్,ఉత్తర ప్రదేశ్,చండీగఢ్,ఢిల్లీ,తమిళనాడు,కర్ణాటక,ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో పర్యటించినట్లు జానపాటి నగేష్ యాదవ్ తెలియజేశారు.

# కోరుట్ల డిపోలో ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 29: కోరుట్ల ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో అత్యధిక ప్రతిభ కనబరిచిన కండక్టర్లు , డ్రైవర్లు,మెకానిక్ లకు ప్రగతి చక్రం పురస్కారాలను మరియు క్యాష్ అవార్డులను డిపో మేనేజర్ మనోహర్ మంగళ వారం అందజేశారు.ఈ అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా తమదైన శైలిలో అత్యధిక ప్రతిభ కనబరిచి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారం , ఫైనాన్షియల్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు , ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిలాల్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ ఖాన్ , సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ , ట్రాఫిక్ మరియు గ్యారేజ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# హైదరాబాద్ లోఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు

## ...... కార్గో లాజిస్టిక్స్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 29:జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఇంకా పలు కార్గో లాజిస్టిక్స్ కేంద్రాల నుండి హోమ్ డెలివరీ బుకింగ్ చేసుకున్న పార్సల్ లను ఇక నుండి హైదరాబాదులో ఇంటి వద్దకే చేర్చనున్నట్లు కరీంనగర్ రీజియన్ కార్గోలాజిస్టిక్స్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపినారు.లి హైదరాబాదులో 31 ప్రాంతాలలో ఈ హోమ్ డెలివరీ అవకాశాన్ని కల్పించడం జరిగింది. పార్సిల్ లను బుకింగ్ చేసుకునే కస్టమర్లు తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు పిన్ కోడ్ నెంబర్లు బుకింగ్ కేంద్రాల వద్ద తెలియజేయాలి.మీరు బుకింగ్ చేసుకున్న పార్సెలను వేగంగా భద్రంగా చేరవేయబడునని ఇట్టి అవకాశాన్ని జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని తెలపడం జరిగింది.అలాగే మరిన్ని వివరాలకై డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు జగిత్యాల- సురేష్ 7780250439కోరుట్ల - రమేష్ 9154298572మెట్ పల్లి - ఉపేందర్ - 9154298574 లను సంప్రదించగలరని తెలిపారు.




# విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధానకార్యదర్శిగా డా.మోహనకృష్ణ భార్గవ నియామకం

నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ బొజ్జనపల్లి నరసింహమూర్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఐదు జిల్లాల కార్యవర్గ ముఖ్య పదాధికారులతో నందాల చందర్ బాబు అధ్యక్షతన వరంగల్ విభాగ్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వీ.హెచ్.పి రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ బొజ్జనపల్లి నరసింహమూర్తి ముఖ్య అతిథిగా,భజరంగ్ దల్ రాష్ట్ర కన్వినర్ శివరాములు అతిథిగా పాల్గొనగా జనగామా జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,సామాజిక కవి, రచయిత డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ ని జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ విశ్వశాంతి,ధర్మ పరిరక్షణ,హిందూ జాగృతి,ఆధ్యాత్మిక ధార్మిక చైతన్యం,ఏకతా సత్సంగం,సేవా సంస్కరణ వంటి అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే ప్రపంచస్థాయి సంస్థ విశ్వహిందూ పరిషత్ కుటుంబంలోకి మోహనకృష్ణ కి కాషాయ కండువా కప్పి స్వాగతం పలికారు.మోహనకృష్ణ తనదైన రచనలు,ఆధ్యాత్మిక చైతన్య కార్యక్రమాలు,పటిష్ఠమైన సంఘ నిర్మాణ శైలి,వ్యక్తి నిర్మాణం, వ్యవస్థలో చైతన్యం తీసుకురాగల సామర్థ్యం,అనేక రంగాలలో నిష్ణాతులైన తీరు ఈ పదవికి సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం కలిగించిందని,ఉన్నత విద్యావంతులైనవారు సమాజంలో ఆధ్యాత్మిక,ధార్మిక చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయవలసింది కోరుతూ అభినందించారు.నందాల చందర్ బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ విస్తృత కార్యక్రమాలు,గ్రామ స్థాయి వరకు కమిటీ నిర్మాణం చేపట్టవలసిందిగా బాధ్యతలు అప్పగించారు.తనపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర, క్షేత్ర, విభాగ్ అధికారులకు ధన్యవాదాలు తెలుపతూ సమర్థవంతంగా తన బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అధ్యక్షులు జయపాల్ రెడ్డి,భూపాలపల్లి అధ్యక్షులు దేవరావ్,మరియు ఇతర జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పదాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనేకమంది ప్రముఖులు,వివిధ విభాగాల కార్యకర్తలు మోహనకృష్ణ కి అభినందనలు తెలిపారు.

# అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

## జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలో ఎటువంటి ప్రమాదములు మరియు ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ జిల్లాలోని సీఐలతో,ఎస్ఐలతో మరియు ఏసీపీ స్థాయి అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ఎక్కడ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదు అని ఆదేశించారు.జనగామ పట్టణంలో బాణాసంచా అనుమతిగల తాత్కాలిక విక్రయ కేంద్రాలను మరియు గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి వారికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన సూచనలు చేశారు.అంతేకాకుండా ఫైర్ సేఫ్టీ పరికరాల యొక్క





పనితనము మరియు మరియు అత్యవసర సమయంలో ప్రమాదాలు జరగకుండా వాటిని ఉపయోగించే విధానం మాక్ డ్రిల్ చేపించి షాపు యొక్క అనుమతి పత్రాలను తనిఖీ చేయడమైనది.జనగామ జిల్లా లోదీపావళి పండుగను పురస్కరించుకొని జనగామ జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణా దారులు ఎవరూ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదన్నారు.అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైర్ సేఫ్టీ మరియు సంబంధిత శాఖల అన్ని రకాల అనుమతులు మరియు వారి సూచనలను పాటించాలి.లైసెన్స్ అనుమతిలో పేర్కొన్న విధంగా అన్ని రకాల ఫైర్ సేఫ్టీ పద్ధతులు మరియు పరికరాలు అన్ని సక్రమముగా పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు.ఎవరైనా దుకాణదారులు,గోడౌన్ ఓనర్లు అనుమతి లేని బాణాసంచా నిలువచేసిన లేదా అనుమతిలేని రిటైల్ దుకాణా దారులకు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునన్నారు.బాణాసంచా అక్రమంగా నిలువ ఉంచిన మరియు అనుమతి లేకుండా అమ్మేవారి నిబంధనలు ఉల్లంఘిస్తే వారి వివరాలు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు.ఈ ఆకస్మిక తనిఖీలలో జనగామ డీసీపీ తో పాటు ఎసిపి పార్థసారథి,సీఐ దామోదర్ రెడ్డి,ఎస్.ఐ రాజేష్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ జిల్లా నాయిబ్రాహ్మణ సహకార సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షులు జిల్లెల గణేష్,కార్యదర్శి కొత్తపల్లి అభినాష్,కోశాధికారి అరిగెల శ్రీరాములు ల ఆధ్వర్యంలో ధన్వంతరీ భగవాన్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రభాకర్, మల్లేష్,వేణు, హరినాథ్,వీరస్వామి,వెంకటస్వామి,కిష్టయ్య,రాజు,బాలరాజు,అఖిల్,కూమార్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:



# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మద్దెల భవానికి ఉస్మానియాలో ఘన సన్మానం

మన సాక్షి గొంతుక, అక్టోబర్ 29. (చెన్నూర్) మంచిర్యాల జిల్లా కి చెందిన పిఓడబ్ల్యు మహిళా నాయకురాలు మద్దెల భవాని కి బహుజన సాహిత్య అకాడమీ వారు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ హ్యూమన్ లీడర్షిప్ అవార్డును అందజేశారు. తదనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పలు విద్యార్థి సంఘ నేతలు మద్దెల భవాని ఘనంగా సన్మానించారు. తమ యొక్క జీవిత ఉద్యమాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బద్రి అన్న,డిబిఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,డిబిఎస్ ఏ ప్రశాంత్ చిన్న, ఎస్ ఎస్ ఫ్ స్టేట్ సెక్రటరీ బాన్సవాడ వేదాంత్ మోర్య, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు మిట్టపల్లి రాధిక, ప్రదీప్ మాసాని, సాయికుమార్ చెన్నూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహం ఏర్పాటు కు ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (అక్టోబర్ 29):తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గాంధీ ఘాట్ వద్ద భారీ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జనగామ జిల్లా అధ్యక్షుడు కన్న పరశురాములు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా జనగామలో గాంధీ విగ్రహానికి పూల దండ వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గాంధీ బోధనలకు అనుగుణంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వ్యవస్థాపక చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తు చేశారు.సామాజిక, ఆర్థిక,రాజకీయ,మానవాళికి సంభందించిన ప్రతి సమస్యకూ గాంధీ రచనలలో మనకు పరిష్కారం లభించగలదు.గాంధీ విగ్రహం ఏర్పాటు వల్ల ఆయన బోధించిన సత్యం,అహింసా మార్గం విశ్వ వ్యాపితంగా ప్రాచుర్యం పొందగలరని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ భావిస్తున్నట్లు తెలిపారు.శాంతి,అహింస,సత్యాలను ఆయుధంగా వాడి ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి పొంది భారత దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన సారథి గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అంటూ అభినందనలు తెలిపారు.ఈ కార్ర్యమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు శ్రీరాం శ్రీనివాస్,రేణుకుంట క్రిష్ణ,గాదె నర్సింహులు,కాముని శ్రీనివాస్ బాబు,రంగు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం30 అక్టోబర్2024

# కొండగట్టులో భక్తుల రద్దీ

మన సాక్షి గొంతుక ,/మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం ముత్యంపేట-కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం కావడంతో భారీగా భక్తుల రాకతో ఆలయంతో పాటు పరిసరాలు కిటకిటలాడాయి.క్యూలైన్లలో భక్తులతో సందడి నెలకొంది.స్వామివారికి ప్రీతికరమైన రోజులైన మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.దీంతో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు, మొక్కులు చెల్లించుకుంటున్నారు.



# ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని శామీర్ పేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంకి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొనడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ శామీర్ పేట గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ లేక పాడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేస్తూ వెటర్నరీ హాస్పిటల్ మంజూరుకై రాష్ట్ర మరియు జిల్లా పశువైద్యాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విబిఆర్ఐ డైరెక్టర్ డా.సుధారాణి,జిల్లా పశువైద్యాధికారి డా.రాధాకృష్ణన్,ప్రచార సంచాలకులు డాక్టర్ వై.నర్సయ్య,మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్,గోపాల మిత్ర హారి,మరియు గ్రామపాడి రైతులు బనుక భిక్షపతి,చాపల నర్సింహులు,సోమనబోయిన వనరాజు,దండు ఉపేందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.




# సర్వే నమోదులో పూర్తి అవగాహన కలిగి ఉండాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు నమోదులో పొరపాట్లకు తావివ్వరాదని, పటిష్టంగా చేపట్టేందుకు పూర్తి స్థాయిలో శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ సర్వే వివరాల నమోదు పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తో మండల స్థాయి ట్రైనర్స్ కి విద్యా శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన సర్వే పై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.సర్వే ను చేపట్టే విధానం పైన ఎన్యూమరేటర్ లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.జిల్లా కోడ్ తో పాటు మండలం,గ్రామపంచాయతీ, హాబిటేషన్ కోడ్ లను తప్పక నమోదు చేయాలన్నారు.ఎన్యుమరేషన్ బ్లాక్ లలోని అన్ని కుటుంబాలను కచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రాము,ఈ.డి.ఎం.గౌతమ్, డి.సి.ఈ.బి.మాస్టర్ ట్రైనర్ రామరాజు,మండల మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

# పి.యం.కిసాన్ కటాఫ్ తో లక్షలాది

# రైతులకు తీవ్ర అన్యాయం

## సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/కరీంనగర్:కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా కోట్లాది మంది చిన్న,సన్నకారు రైతుల కోసం ప్రతి యేట పంట సాయం కోసం పి. యం.కిసాన్ క్రింద 6 వేల రూపాయల చొప్పున అందిస్తుంది.గత ఆరు సంవత్సరాల నుండి లక్షలాది మంది రైతుల ఈ పథకంతో లాభం పొందుతున్నారు.అయితే ఈ పి.యం. కిసాన్ స్కీం లో ఉన్న చాల మంది రైతులు చనిపోయినారు.అలాగే లక్షలాది మంది రైతుల భూములను అమ్ముకున్నారు.చాల మంది రైతులు విరాసత్తు,గిఫ్ట్,సేల్ డి డిగా భూములు చేతులు మారినవి.కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ ఫి.యం.కిసాన్ స్కీమ్ కు 2019 సంవత్సరం వరకు కటాఫ్ పెట్టారు.దానివల్ల భూములు చేతులు మారిన లక్షలాది రైతులకు తీరని అన్యాయం జరుగుతున్నది.కావున పి.యం. కిసాన్ కటాఫ్ ను ఏత్తివేసి 2019 సంవత్సరం తర్వాత కొత్త పట్ట పాస్ పుస్తకాలు వచ్చిన లక్షలాది రైతులకు అవకాశంలకల్పించాలని సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మండలంలోని శామీర్ పెట్,వడ్లకొండ లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, ధాన్యం కొనుగోలు కు కావలిసిన పరికరాలను,గోనె సంచులను అధికారులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు.నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ... ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.కేంద్రాలకి ధాన్యం తెచ్చే ప్రతీ రైతుకి టోకెన్ లను జారీ చేయాలని టోకెన్ల ప్రకారమే కొనుగోలు జరగాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకి తరలించాలన్నారు.ప్రతి కేంద్రం లో రైతులకు కావలిసిన తాగునీరు,నీడ లాంటి కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు.కొనుగోలు కు సంబందించిన రికార్డులను,ఆన్లైన్ లో చేసే ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు.ధాన్యం తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి కొనుగోలు ప్రక్రియ లో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు,మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు

# లింగాల సుభాష్ చందర్ రెడ్డి స్ఫూర్తితో

## పార్టీని మరింత బలోపేతం చేస్తాం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత రైతు కిసాన్ సెల్ కన్వీనర్ లింగాల సుభాష్ చందర్ రెడ్డి సేవలు మర్చిపోలేనివని ఆయన స్ఫూర్తితో పార్టీని మరింత బలపేతం చేస్తామని మాజీ జెడ్పిటిసిలు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి,గుడి వంశీధర్ రెడ్డి అన్నారు.మంగళవారం లింగాల సుభాష్ చందర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు పార్టీ కార్యకర్తలు ప్రముఖులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి సుభాష్ రెడ్డి అన్నారు.ఆయన చేసిన సేవలను పార్టీ కార్యకర్తలు నాయకులు స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని వారు కోరారు.గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి అంచలంచలుగా రాష్ట్రస్థాయిలో పేరుపొందిన లీడర్ లింగాలని అన్నారు.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు,సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి నేత,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రామ్మూర్తి,గొట్టం భాస్కర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరు శివ కుమార్,దిలీప్ రెడ్డి,విజయ్ కుమార్,క్రాంతి కుమార్,మినుముల యాదవ రెడ్డి,లింగాజీ,మంచాల ఎల్లయ్య,పార్టీ మండలఅధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,మార్కెట్ డైరెక్టర్ రమేష్ పటేల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయంలో దళితుల

# సమగ్ర అభివృద్ధే ధ్యేయం

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కారు లబ్ధిదారుడికి అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :దేశంలో ఎక్కడా లేనివిధంగా గత ప్రభుత్వంలో కేసీఆర్ హయాంలో దళిత బంధు పథకంతో పాటు కార్పొరేషన్ సబ్సిడీలు ప్రవేశపెట్టి దళితుల సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టారని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రలోని ఎమ్మెల్యే నివాసంలో గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కారు ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన గదరాజు కనుకయ్య లబ్ధిదారుడు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ..ఎస్సీ కులాల సంక్షేమానికి గత ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య,బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గదరాజు చందు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 11 న సిపిఎం

# జనగామ పట్టణ 20 వ మహాసభ




మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్: పట్టణంలో నవంబర్ 11న కామాక్షి ఫంక్షన్ హాల్ లో 20 వ సిపిఎం పట్టణ మహాసభను జయప్రదం చేయాలని జనగామ సిపిఎం కార్యాలయంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శిజోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో పార్టీ 20 వ మహాసభలు కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైతుందన్నారు.ఈ మహాసభలో మూడు సంవత్సరాల సిపిఎం పార్టీ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలు రూపొందించుటకు ఈ సభ జరుగుతుందని,పట్టణ ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించి సభను జయప్రదం చేయాలని అన్నారు.పట్టణ ప్రజలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు,అన్ని రకాల పెన్షన్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని,పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మాణం,దోమలు చెత్త చెదారం లేని,సుందర పట్టణంగా తీర్చిదిద్దాలని,పట్టణంలో వరద నివారణతో పాటు,కోతులను కుక్కలను నివారణ,రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా మార్చాలని,పట్టణంలో పార్కులను ఏర్పాటు చేయాలని దుర్గమ్మ కుంట పార్కును మౌలిక వసతులు కల్పించాలని జనగామ పట్టణంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు మహిళలకు ఉపాధి కల్పించాలని,విద్య వైద్యం మెరుగుపరచాలని ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు అరికట్టాలని ప్రజల పక్షానఅనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు.రాబోయే రోజులలో జనగామ పట్టణ అభివృద్ధి కోసం సిపిఎం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య,పందిళ్ళ కళ్యాణి,పల్లెర్ల లలిత,ఎండి గౌసియా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

## మండల మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు.మండలంలోని మాణిక్యపురం గ్రామంలో (ప్యాక్స్ కళ్లెం) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోళ్లు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్,ప్యాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్,వైస్ చైర్మన్ చౌదరపల్లి విజయ్ భాస్కర్,డైరెక్టర్లు ఏలే మూర్తి,నర్రా ప్రతాపరెడ్డి,మబ్బు రమేష్, జనగామ మార్కెట్ డైరెక్టర్ శ్రీలత రెడ్డి,విజయ డైరీ చైర్మన్ రాగం నారాయణ,ఎనబావి మాజీ ఉపసర్పంచ్ పుట్టాసిద్దులు,బొల్లంపల్లి నాగేందర్, దూసరి గణపతి,నర్ర శ్రీకాంత్ రెడ్డి,బుషిగంపల ఆంజనేయులు,నల్లగొండ నవీన్ కుమార్,రాగం రాంనర్సయ్య,మరి కుక్కల స్వామి,మరి కుక్కల పరశురాములు,రాగం కనకయ్య,ప్యాక్స్ సీఈఓ మల్లేశం, ఏఇఓ సౌజన్య,మరియు మండల నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.